క్లుప్తంగా

కళాశాల అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి

భువనగిరి : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలని కళాశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధి సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ గోమారి సుధాకర్‌రెడ్డి, కొలుపుల వివేకానంద, కమిటీ సభ్యులు షేక్ హమీద్ పాష, పూస శ్రీనివాస్, జిట్టా బాస్కర్‌రెడ్డి, పెంట నర్సింహ, ఏశాల అశోక్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలి

భువనగిరిటౌన్ : విద్యార్థినుల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ హనుమంతు కే. జండగేకు వినతి పత్రం అందజేశారు. బాధిత కుటుంబనికి కలెక్టర్ నిధి నుంచి రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ, దేవేందర్ మాదిగ, లింగం మాదిగ. మందాల రామస్వామి, కోళ్ల జహంగీర్, కుశంగాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కూరెళ్ల'కు సన్మానం

రామన్నపేట : పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మధురకవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను బుధవారం ఆర్టీఐ రక్షక్‌టీం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు ఆవనగంటి సతీష్, సంస్థ సభ్యులు రోళనగరి యాదయ్య, కళ్లెం ధర్మనీల, కోట సుధాకర్, కొండ మల్లేశం, లవనం ఉపేందర్, సిర మహేష్, గందమల్ల శ్రీనివాస్, రవి, రమేష్, శ్రీకాంత్, ఆవనగంటి స్వామి, లైబ్రేరియన్ తాటిపాముల స్వామి పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి రోజున సెలవు ప్రకటించాలి

యాదగిరిగుట్ట: ఈ నెల 15న జరిగే సేవాలాల్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను హైదారాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా యాదాద్రి పుణ్యక్షేత్రంలో బంజారా భవన్ నిర్మాణం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భుక్యా సంతోష్‌నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ రవినాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, సముదర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిటౌన్ : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయించి వృత్తిరక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం,జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ, గుండు వెంకటనర్సు, బొడ ఆంజనేయులు, గట్టు రాజు పాల్గొన్నారు.

బాలుడు అదృశ్యం

భువనగిరి క్రైం : బాలుడు అదృశ్యమయ్యాడు. భువనగిరిలో బుధవారం వెలుగుచూసిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామబాద్ జిల్లాలోని రాతాల రాంరెడ్డి గ్రామానికి చెందిన బైండ్ల చిన్నరాజు, తన భార్య రాధమ్మ కుమారుడు సిద్దిరాముడు, సోదరి రాజేశ్వరితో కలిసి జీవనోపాధి నిమిత్తం ఈ నెల 4న భువనగిరి పట్టణానికి వచ్చారు. రాత్రి కావడంతో బస్టాండ్ ఎదురుగా ఉన్న బట్టల దుకాణం ముందు పడుకున్నారు. తెల్లవారేసరికి కుమారుడు సిద్దిరాములు(6) కనిపించలేదు. చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయం పరిశీలన

రాజాపేట : మండల తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆర్డీఓ అమరేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలో నిర్వహించే సమ్మక్క – సారలమ్మ జాతరపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్‌రావు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, ఆర్ఐ రమేష్ పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

రాజాపేట : మండలంలోని లక్ష్మక్కపల్లి శివారులో నిర్మిస్తున్న సమ్మక్క – సారలమ్మ గద్దెల నిర్మాణ పనులను బుధవారం నిర్వాహకులు వెంకటాపురం క్రాంతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం లక్ష్మక్కపల్లిలో ఈ నెల 21 నుంచి 24 వరకు జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- ఊరూరా ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు ప్రారంభం
- బొమ్మలరామారంలో స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



బొమ్మలరామారం : వీధులను శుభ్రం చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భూదాన్‌పోచంపల్లి : కనుముకులలో చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

బొమ్మలరామారం : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం నేరవేరేందుకు అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ఎంపీటీసీ ఈదమ్మ, శ్రీహరి నాయక్, రామిడి జంగారెడ్డి, యావపూర్ రాజు నాయక్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, రాంపల్లి మహేష్ గౌడ్, రాజేష్ , నందరాజ్ గౌడ్ పలు వురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా బుధవారం ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు ప్రారంభయ్యాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పీటీసీ సుబ్బారు బీరుమల్లయ్య, ఎంపీడీఓ గుత్త నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఏపీఓ అనురాధ, స్పెషల్ ఆఫీసర్ భరత్, ఎంపీటీసీలు వెంకటేశం, గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, బొక్క కొండల్‌రెడ్డి, లలిత మల్లయ్య, రాంపల్లి కష్ణ, పాశం శివానంద్, రమేష్ యాదవ్, పారిజాత శంకర్ బాబు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక, రాఘవాపురం, మంతపురి శారాజీపేట, శ్రీనివాస్‌పురం గ్రామాల్లో బుధవారం పారిశుధ్య వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్, ఎంపీఓ, కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ నిరంజన్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, యాస లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఏపీఓ బి. రమేష్, ఏఈఓ మనీష పాల్గొన్నారు.



రామన్నపేట : మునిపంపులలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వీధులను శుభ్రం చేశారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాంచారిపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ గంధమల్ల భిక్షపతి, న ర్సమ్మ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : నాగిరెడ్డిపల్లిలో పారిశుధ్య వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రామన్నపేట : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, ప్రత్యేకాధికారులు ఎస్. శైలజ, ఎం.శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం కక్కిరేణి, పల్లివాడ, మునిపంపుల గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను నిర్వహించి అవగాహన ర్యాలీలు నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీటీసీ గాదె పారిజాత, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, ఎంపీడీఓ బాలశంకర్ అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పిలాయిపల్లి, జూలూరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీఓ మాజీద్, ఎంపీటీసీలు బందారపు సుమలత లక్ష్మణ్, శంకరమ్మ, కిష్టయ్య పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : రాఘవాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గుండాల : మండలవ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తాండ్ర అమరావతి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు జలకుమారి, జి.శ్రీనివాసులు, ప్రత్యూష, యాకూబ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యం

వలిగొండ : మండల వ్యాప్తంగా బుధవారం పారిశుధ్య వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలోఎంపీడీఓ, వెల్వర్తి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గీతా రెడ్డ, నరేందర్, కల్కురి రాములు, నామాల ఉప్పలయ్య, కల్కురి ముత్యాలు, బుడిగె కిష్టయ్య, భిక్షమయ్య, వెంకటేశం, యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

భువనగిరి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ నాగార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వెన్నెల కళాశాలలో జాతీయ హరిత దళం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సుస్థిర జీవన శైలిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మెజిషీ యన్ సంతోష్ ఆధ్వర్యంలో వాతావరణంలో వస్తున్న మార్పుల పై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీసీ స్టేట్‌ప్రాజెక్టు ఆఫీసర్ రాధిక, రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి భరణీకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ు పాల్గొన్నారు.

'లయన్స్' సేవలు అభినందనీయం

రామన్నపేట : లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రామన్నపేట సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రామన్నపేట లయన్స్ క్లబ్ వార్షిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మల్టిపుల్ లియో కో ఆర్డినేటర్ గోవిందరాజులు, యారాల ప్రభాకర్, జెల్ల దశరథ, క్లబ్‌అధ్యక్షుడు సంజీవరెడ్డి, బొడ్డు వెంకటేశం, క్రిష్టారెడ్డి, ప్రభాకర్, భిక్షంరెడ్డి, న ర్సిరెడ్డి సూర్యనారాయణ, గోవర్ధనాచారి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

రామన్నపేట : గ్యాస్, పెట్రోల్, డీజిల్ పైప్‌లైన్ల వెంట ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలపై రామన్నపేట మండలం బోగారం శివారులో హెచ్‌పీసీఎల్, గేయిల్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ కేవీ జగన్నాథరావు హెచ్‌పీసీఎల్ డీజీఎం టి.రఘుపతి గేయిల్‌డీజీఎం యోగేష్‌గౌతం హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీసీఈఓ కృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, శ్రీలక్ష్మీ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశ ఏర్పాట్ల పరిశీలన

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డిపై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 9న జరుగనున్న సమావేశ ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

బొమ్మలరామారం : ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని సోలీపేట్ గ్రామ పరిధిలోని రాముని తండాలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. తండాలో కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లను మంజూరు చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల బతుకులు మారలేదన్నారు. వాటర్ ప్లాంట్ కోసం గది నిర్మాణం చేసిన దీరావత్ లింగ స్వామిని అభినందించారు.అనంతరం ఇటివలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడు నాగిరెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోకు మధు సూదన్ రెడ్డి, బీర్ల రాజేశ్వర్ యాదవ్, సుధాకర్, ఎంపీటీసీ శ్రీహరి నాయక్, మాజీ ఎంపీటీసీ మాంధాల రామస్వామి, రామిడి జంగారెడ్డి, వెంకటేష్, గోలిపల్లి కృష్ణారెడ్డి, యావపూర్ రాజు నాయక్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, బైసు రాజేష్ పైలెట్, సునీత రవీందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రెడ్యా నాయక్ పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట : కేంద్రం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఈనెల 16న తలపెట్టిన కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను గురువారం యాదగిరిగుట్టలో ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య, బీసీ సబ్ ప్లాన్ జిల్లా అధ్యక్షుడు కళ్లెం కృష్ణ, సీపీఐ మండల కార్యర్శి కల్లెపల్లి మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మహేందర్, పేరబోయిన పెంటయ్య, రాజు, ఇస్తారి పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గోద శ్రీరాములు, నాయకులు

భువనగిరి రూరల్ : ఈ నెల 16న నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కా కుమారి పిలుపునిచ్చారు. మండలంలోని చీమలకొండూర్, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో గ్రామీణ బంద్‌కు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తమ్మ, పి.బాలస్వామి, జె.భవాని, నర్సింహ, యశోద, లూర్దయ్య, భవిత, అంజయ్య, పద్మ, గౌరమ్మ, జ్యోతి, రేణుక పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. బుధవారం మండలంలోని భీమనపల్లి గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భిక్షపతి, మాజీ ఎంపీటీసీ బూరుగు భిక్షపతి, మల్లయ్య, వంశీ, లింగస్వామి, భీమయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఈ నెల 16న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లభట్ల శ్రీనివాసరావు, బుర్ర అనిల్, ఎల్లయ్య, రామస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

బొమ్మలరామారం : ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం, సాయిలు ,యాదగిరి, నర్సింహ, ప్రమీల, సునీత, అనిత, రమణ లక్ష్మి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



కేంద్ర పథకాలను వివరిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు రమనగోని శంకర్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం లింగోజిగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మరోసారి నరేంద్రమోదీని ప్రధానిగా గెలిపించుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, గావ్ చల్ అభియాన్ కన్వీనర్ కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు బాతరాజు తరుణ్, కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, నాయకులు దాసోజు భిక్షమాచారి, కాసుల వెంకటేశం, నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, ఎర్ర గణేష్, బండారు మహేందర్‌రెడ్డి, పర్నె అంజిరెడ్డి, సత్యనారాయణ, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, పిల్ల బుచ్చయ్య, పల్లె వెంకట్‌రెడ్డి, పెద్దగోని జంగయ్య, బాతరాజు గణేష్, లింగస్వామి పాల్గొన్నారు.

ప్రజలు బుద్ధిచెప్పినా బీఆర్ఎస్ తీరు మారడం లేదు

గుండాల : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా బీఆర్ఎస్ నాయకుల తీరు మారడం లేదని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్లు దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని దోచుకుని దివాళా తీయించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ .షర్ఫోద్దిన్, యాదగిరి, వెంకటేశ్వర్లు, రాజరత్నం, దశరథ గుప్తా, సిరాజోద్దిన్, అంజ య్య, అన్నెపర్తి యాదగిరి, కనకారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

మోత్కూరు : శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి, నాయకులకు తగిన బుద్ధి చెప్పినా వారి బుద్ధి మారడం లేదని అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్రెపాటి యుగేందర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయిన నాటి నుంచి మతిభ్రమించి పూటకో తీరుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

యాప్‌పై అవగాహన కల్పించాలి

భువనగిరిటౌన్ : భువనగిరి సిటీజన్ యాప్‌పై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ యాప్‌పై ఏఎస్‌సీఐ సంస్థ ప్రతినిధులు మున్సిపాలిటీ సిబ్బందికి వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో ఓం ప్రకాష్, అవినాష్, ఎస్సై ప్రసాద్, దోసపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

మోత్కూరు : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూరు యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మెడివిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మినర్సింహ రెడ్డి ప్రారంభించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మోత్కూరు యూనిట్ అధ్యక్షుడు బద్దం యాదిరెడ్డి, కార్యదర్శి వల్లభాయ్, యాదగిరి, జిల్లా ప్రతినిధి ఎం.అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రాంరెడ్డి, టి.ప్రభాకర్, మర్రి ఆనందం పాల్గొన్నా రు.

సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నాగారంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగులకు 6 వేల పింఛన్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. దానిని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బర్ల పార్వతీ, అనగంటి రేణుకా, గొల్ల శ్రీను, యాదయ్య, సావిత్రీ, అనిత, ఉమా, రేణుక, సైదులు, శ్రీహరి, స్వామి పాల్గొన్నారు.

మోతె పిచ్చిరెడ్డి రాజీనామాతో బీఆర్ఎస్‌కు నష్టం లేదు



మాట్లాడుతున్న బీసు చందర్ గౌడ్

ఆత్మకూరు(ఎం): ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి రాజీనామాతో బీఆర్ఎస్‌కు ఎటువంటి నష్టం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పని చేశాడని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై నిందలు వేస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరక్టర్ పంజాల వెంకటేష్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, గడ్డమీది రమేష్ గౌడ్, గడ్డం దశరథ గౌడ్, సత్తయ్య, ఎర్కల స్వామి, కోరె వెంకన్న, నాతి రాజు, సుంచు నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

సంస్థాన్ నారాయణపురం: అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీపీ గుత్తా ఉమాదేవి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీటీసీలు బచ్చనగోని గాలయ్య, మర్రి వసంత, యాదయ్య, పావని, రాము లమ్మ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని బుధవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, శ్రీధర్‌బాబు, సైదులుగౌడ్, లక్ష్మణ్, బాబాషరీఫ్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే దాడులు చేస్తామనడం తగదు

యాదగిరిగుట్ట : మాజీ సీఎం కేసీఆర్‌ను దూషించడాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తామనడం తగదని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో దాడులు, తిట్లు, చెప్పులతో కొట్లాడుడే తప్పా అభివృద్ధి ప్రస్తావన రావడం లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, పాపట్ల నరహరి, అండాలు, కళ్లెం స్వాతి, ఆరె యాదగిరి గౌడ్, సతీష్, సత్యనారాయణ, బాలయ్య గౌడ్, పాండవుల భాస్కర్, మిట్ట అనిల్ గౌడ్, కొన్యాల నర్సింహారెడ్డి, కల్వకొలను సతీష్‌రాజ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మాజీ పాలకవర్గానికి సన్మానం

చౌటుప్పల్ : మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామ పంచాయతీ తాజా మాజీ పాలకవర్గాన్ని బుధవారం పలువురు గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మాజీ సర్పంచ్ మిర్యాల పారిజాతగోపాల్ ఉపసర్పంచ్ జంగిలి మహేష్ పృథ్వీ, ఎంపీటీసీ తడక పారిజాత, కార్యదర్శి కిరణ్, రమేష్, లింగస్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన గోగు కుమార్‌ను బుధవారం 2002– 03 పదో తరగతి పూర్వ విద్యార్థులు పరామర్శించారు. అనంతరం రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. అక్కంపేల్లి గ్రామానికి చెందిన శంకరి మల్లయ్య, పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన శివరాత్రి పార్వతమ్మలు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలకు బుధవారం ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మహమ్మద్ గౌస్ బాబా, ధ్యానబోయిన స్వామి, మిర్యాల శ్రీనివాస్, బొల్లు వలిభాష, నరేష్, పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బసంతపురం గ్రామానికి చెందిన వల్లకొండ రాజు గుడిసె ఇటీవల దగ్ధమైంది. బుధవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మమత రమేష్, గౌస్, సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని అల్లాపురం, ఖైతాపురం గ్రామాల్లోని పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. అనంతరం స్కూల్‌బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.మాధవి, ఎస్.పురుషోత్తంరెడ్డి, వైద్యుడు జయంత్‌కుమార్, ఉపాధ్యాయుడు జంగాచారి, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు భాషబోయిన రాజేష్ బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్‌చైర్మన్ అంజయ్య, శేఖర్, బోయ దేవేందర్, నర్సింహ , రమేష్ పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్ పుస్తకాలు అందజేత

భువనగిరి: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు బుధవారం కాంగ్రెస్ నాయకుడు చిరంజీవి కెరీర్ గైడెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంధ్ర శ్రీకాంత్, షేక్ హమీద్ పాష తదితరులు ఉన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

మోత్కూరు : మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ జగన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గుండు వెంకటనర్సు, గట్టు రాజు, కోమటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేయాలి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మహిళా సమాఖ్య సమితి జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత డిమాండ్ చేశారు. బుధవారం వంటగ్యాస్ సిలిండర్ రూ.500 లకే ఇస్తామన్న ప్రభుత్వ హామీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ గ్యాస్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిండిగళ్ల రుక్మిణి, మహమ్మద్ రేష్మ, పూజిత, అలివేలు, మౌనిక పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రాజు, బండి జంగమ్మ, ఆంజనేయులు, పెద్దం ఆంజనేయులు, జానమ్మ, జాహంగీర్, నాగలక్ష్మి, జ్యోతి, శోభ, లక్ష్మి పాల్గొన్నారు.